# 12

# ఏడింతల ఐక్యము కలిగియుండుట

# (4:4-6)

సంఘము యొక్క సమైక్యత గూర్చి చర్చిస్తూ, సంఘ సభ్యులు సమైక్యమై యుండాల్సినవి దైవీకమైన ఏడు "ఒక్కటే" అను విషయాల జాబితాలు పౌలు మనముందుంచుచున్నాడు. దేవుడు తన వాక్యములో సెలవిచ్చిన వాటిని గౌరవించుట ద్వారా క్రైస్తవులు ఈ సూత్రముల విషయంలో ఏకీభవించుట ఐక్యమునకు అగత్యమై యున్నది.

## ఒక్కటే శరీరము (4:4)

**[4]శరీర మొక్కటే ...**

**వచనము 4. శరీర మొక్కటే** అను మాటలు క్రీస్తు శరీరమును, అనగా సంఘమును గూర్చిన ప్రస్తావనయై యున్నది. దేవుడు క్రీస్తును సంఘమునకు, అనగా "ఆయన శరీరమైయున్న దానికి" శిరస్సుగా చేసాడు (1:22, 23). ఆయన యూదులను మరియు అన్యజనులను "ఒక్క నూతన పురుషునగా" చేసి ఈ ఉభయులను దేవునితో సిలువ వలన "ఏక శరీరములో" సమాధానపర్చాడు (2:15, 16). అన్యజనులు "సమాన వారసులు మరియు ఒక శరీరమందలి సాటి అవయవములై" యుండిరి (3:6), గనుక ప్రతి సభ్యుడు/సభ్యురాలు తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా క్రీస్తు శరీరము కట్టబడవలసి యున్నదని పౌలు ఉదాహరణంగా చిత్రీకరించాడు (4:11, 12, 16). క్రీస్తు, "శరీరమునకు రక్షకుడై యున్నాడని" కూడ మనము చదువుచున్నాము (5:23). క్రీస్తు ఒక్క శరీరమును కలిగియున్నాడని ఈ వాంగ్మూలముల నుండి ఒకరు యుక్తమగా చెప్పవచ్చును; ఈ ఒక్క శరీరము, యూదులు మరియు అన్యజనులు కలిసియున్నది, దేవునితో సమాధానపరచబడిన వారందరూ గలదై యున్నది; ఈ శరీరము ప్రతి సభ్యుడు/సభ్యురాలు తన తన పరిమాణమును చొప్పున పనిచేయుట వలన కట్టబడి యున్నది; మరియు ఈ శరీరము రక్షింపబడినవారు గలదై యున్నది. ఒకడు దేవునితో సమాధానపరచబడి వాని పాపము నుండి రక్షింపబడినట్లయితే, వాడు సంఘములో ఒక సభ్యుడై లేక భాగమై యున్నాడు.

ఒకడు పాపము నుండి రక్షింపబడినను ఎన్నడును ఒక సంఘములో సభ్యుడై యుండజాలడను అభిప్రాయము లేదా ఒకడు రక్షింపబడునట్లు ఏదైన ఒక నిర్దిష్టమైన పని చేయాల్సి వుంటుందనియు, వాడు ఒక సంఘములో సభ్యుడగుటకు మరొక నిర్దిష్టమైన పని చేయాల్సివుంటుందను విషయమును క్రొత్త నిబంధన బోధించుట లేదు. ఇంకా, అనేకమైన ఆ యా క్రైస్తవ మత శాఖలకు సంబంధించి యుంటూ, వెవ్వేరు మరియు వివాదాస్పదమైన సిద్ధాంతాలను ఉపదేశిస్తున్నవారే క్రీస్తు శరీరమై యున్నారను భావము సహితము క్రొత్త నిబంధన ఉపదేశము కాదు. సంఘములో విభజనలు ఉండాలను విషయానికి ఇది ముక్కుసూటియైన వ్యతిరేకతయై యున్నది (1 కొరింథీయులకు 1:10 చూడుము).

సంఘము క్రీస్తు "శరీరముగా" అనేక అంతర్భావములు గలదై యున్నది, అవి లేఖనాలలో మరొక చోట తెలియజెప్పబడుచున్నవి. క్రీస్తు సంఘమునకు శిరస్సై యుండుట, సంఘముపై సర్వాధికారము ఆయనకే కలదనియు, గనుక సంఘము యొక్క సమస్త కార్యకలపాలకు, క్రొత్త నిబంధన ద్వారా బయలుపరచబడిన తన చిత్తము ద్వారా ఆయన నేతృత్వము వహిస్తున్నాడనియు నొక్కివక్కాణిస్తుంది (మత్తయి 28:18; కొలొస్సయులకు 1:18; 1 పేతురు 4:11 చూడుము). ఒక శరీరముగా గల సంఘమును గూర్చిన వర్ణన "అనేకమైన అవయవములు" కలవు కాని "శరీరము" ఒక్కటే అని సూచిస్తుంది (1 కొరింథీయులకు 12:12). క్రైస్తవులు "ఒక్క శరీరము లోనికి ఒక్క *ఆత్మ* యందే బాప్తిస్మము పొందారు" (1 కొరింథీయులకు 12:13). అనగా మనమందరము పరిశుద్ధాత్మ యొక్క *ఆదేశము* మేరకు బాప్తిస్మమియ్యబడితిమని గాని, లేదా బాప్తిస్మము సమయమందు పరిశుద్ధాత్మ మనలను ఒక్క శరీరములో *ఉంచుచున్నాడని* గాని ఇది అర్థమీయవచ్చును. అలాగని, ప్రతి క్రైస్తవుడు పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము పొందాడనునది దీని అర్థము కాదు. లేఖనములలోని రెండు సంఘటనలు మాత్రమే పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మముగా గుర్తింపబడి యున్నవి: ఈ సంఘటనలలో అపొస్తలుల కార్యములు 1:5; 2:4లో పేర్కొనబడిన అపొస్తలులు మరియు అపొస్తలుల కార్యములు 10:44-47; 11:15-17లోని కొర్నేలి మరియు అతనితో కూడ ఉండినవారును చేరియున్నారు. 1 కొరింథీయులకు 12:13లో, "మనమందరము ఒక్క శరీరములోనికి ... బాప్తిస్మము పొందితిమని" పౌలు చెప్పుచున్నాడు. బాప్తిస్మము, అనగా "సమస్త జనుల నిమిత్తమై" ఉద్దేశింపబడిన బాప్తిస్మము (మత్తయి 28:19, 20; మార్కు 16:15, 16; అపొస్తలుల కార్యములు 2:38, 39 చూడుము), కొరకు నీళ్లు అవసరమై యుండినవి (అపొస్తలుల కార్యములు 8:36-39). ఈనాడు మనకు "ఒక్కటే బాప్తిస్మము" కలదనియు, అది మనలను "ఒక్క శరీరములో" ఉంచునదనియు ఎఫెసీయులకు 4:5 సెలవిస్తుంది.

ఒక్క శరీరములోని ప్రతి సభ్యుడు/సభ్యురాలు వెవ్వేరు పనులు చేయునని లేక చేయవలసియున్నదని కూడ పౌలు విశదపరుస్తున్నాడు (1 కొరింథీయులకు 12:14-20). ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుట ద్వారా భౌతికకాయము సరైన విధంగా పనిచేయవలెనని దేవుడు రూపకల్పన చేసినట్లుగానే, సంఘములో సహితము ప్రతి సభ్యుడు/సభ్యురాలు సంఘమంతటి సంక్షేమము నిమిత్తము పనిచేయుటకు తన సొంత వరమును లేక తలాంతును లేదా సామర్థ్యమును కలిగియున్నారు. శరీరములోని ప్రతి అవయవము ప్రాముఖ్యమైనదేనని పౌలు సూచిస్తున్నాడు (1 కొరింథీయులకు 12:21-24). ఉదాహరణ భౌతిక కాయములో, (కంటి) చూపునకు కన్ను మంచిదై యున్నది, కానీ వినుటకు కాదు. ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుట ద్వారా భౌతిక కాయము సరైన విధంగా పనిచేస్తుంది. అదే విధంగా, క్రీస్తు శరీరము అనగా సంఘములోని ప్రతి సభ్యుడు/సభ్యురాలు తన తన పరిమాణము చొప్పున పనిచేసినప్పుడు, సంఘమంతా కలిసి దేవుడు చేయదలచిన దానిని సాధిస్తుంది.

శరీరము ఏకమై యుండాలి. విభజింపబడిన శరీరము ఎలాగైతే సరైన విధంగా పనిచేయజాలదో, అదే విధంగా విభజింపబడిన సంఘము సహితము ఏ పనినైనను సరైన విధంగా సాధింపజాలదు. క్రీస్తు శరీరము ఒకరి నొకరు ప్రేమించుకొనుచు "ఒకరి

నొకరు పరామర్శించుకొను" సభ్యులతో కూడినదై యున్నది గనుక "ఒక అవయవము శ్రమపడునప్పుడు, అవయవములన్నియు దానితో కూడ శ్రమపడును" (1 కొరింథీయులకు 12:25, 26). భౌతిక శరీరములోని ఏ ఒక్క అవయవమైనను బాధపడునప్పుడు, శరీరమంతా బాధపడుతుంది. అదే విధంగా, సంఘములోని ఒక సభ్యుడు/సభ్యురాలు బాధపడునప్పుడు, సంఘములోని సభ్యులందరు బాధ నొందుదురు; అలాగే, ఒక సభ్యుడు సాధించినప్పుడు, సంఘ సభ్యులందరును సాధించినవారౌతారు.

లేఖనముల యెడల గణనీయమైన గౌరవము కలిగియుండుట ద్వారా ఏర్పడు బైబిలు సంబంధమైన ఆధారమే సంఘ సమైక్యతకు ఆవశ్యకమైన అంశమని బోధిస్తూ, "శరీర మొక్కటే" అని పౌలు సెలవిస్తున్నాడు. మన బహుళ సంస్కృతి భిన్నమైన ఆలోచనలను కలిగియున్నప్పటికి క్రీస్తు ఒకే ఒక్క సంఘమును కలిగియున్నాడు.

## ఒకే ఆత్మ (4:4)

**4ఆత్మయు ఒక్కడే ...**

**వచనము 4. ఆత్మయు ఒక్కడే** అను మాటలు బయలుపాటు ద్వారా, దేవుని నిత్య సంకల్పమును తేటపరచిన, పరిశుద్ధాత్మకు సంబంధించినవై యున్నవి (1 కొరింథీయులకు 2:13; ఎఫెసీయులకు 3:1–10 చూడుము). ఆయన శరీరమునకు జీవమిచ్చును (2 కొరింథీయులకు 3:6), సంఘములో నివసించును (1 కొరింథీయులకు 3:16), క్రైస్తవునిలో నివసించును (1 కొరింథీయులకు 6:19). ఇంకా, ఆయన క్రైస్తవుని బలపర్చును (ఎఫెసీయులకు 3:15–18), ఆయన వానిని క్రీస్తు ఆగమనమందు సంపాదించుకొనిన సంపూర్ణ స్వాస్థ్యమునకు సంచకరువుగా ముద్రించియున్నాడు (1:13, 14 చూడుము). ఈ ఒక్క **ఆత్మ** దేవుని సన్నిధికి చేరుకొనగల అనుకూలమైన అందుబాటును కలుగజేయును (2:18) గనక ఆయన సంఘములోని సమైక్యతకు మూలాధారమై యున్నాడు. కాబట్టి, ఈ ఐక్యము "**ఆత్మ** కలిగించు ఐక్యము" అని సంబోధింపబడుచున్నది (4:1).

## ఒక్క నిరీక్షణ (4:4)

**4ఆ ప్రకారమే మీ పిలుపువిషయమై యొక్కటే నిరీక్షణ యుండుటకు పిలువబడితిరి.**

**వచనము 4. పిలువబడిన** మరియు **పిలుపు**నకు సంబంధించిన భావనలు ఈ పత్రికలో ఇంతకు మునుపు నివేదింపబడినవి. 1:17–19లో, "ఆయన మిమ్మును [వారిని] పిలిచిన పిలుపువల్లనైన నిరీక్షణ యెట్టిదో ... [వారు] మీరు తెలిసికొనునట్లు జ్ఞానము మరియు ప్రత్యక్షతయును గల మనస్సు కలిగియుండవలెనని పౌలు క్రైస్తవుల కొరకు ప్రార్థించాడు. "[వారు] మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా ... నడుచుకొనవలెనని" ఆయన వారిని 4:1–3లో బతిమాలుచున్నాడు. మొదటి వాక్యభాగములో, ఉద్ఘాటన పిలిచినవానిపై ఉండింది, అయితే రెండవ ప్రస్తావన పిలుపునే నొక్కివక్కాణిస్తుంది. 4వ వచనం పిలువబడిన వారి గూర్చి మాటలాడుచున్నది. పిలుపునకును మరియు నిరీక్షణకును ఐక్యతతో గల సంబంధమేమిటి? ఎఫెస్సు సంఘములోని అన్యజనులు

ఒకప్పుడు క్రీస్తు నుండి వేరుపరచబడినవారును నిరీక్షణలేనివారునై యుండిరి, కానీ వారు క్రీస్తును అంగీకరించిన క్రైస్తవులైనప్పుడు వారికి క్రీస్తునందలి నిరీక్షణ కలిగినదని పౌలు చెప్పుచున్నాడు (1:11, 12; 2:12). నిరీక్షణను కలుగజేసిన ఆయన పిలుపును ఇచ్చుట ద్వారా దేవుడు ప్రదర్శించిన చొరవనుబట్టి ఈ నిరీక్షణ ఎఫెసీయులకు అనుగ్రహింపబడింది (1:17–19). వారి నిరీక్షణ, వారు క్రీస్తు నందు పరలోక భూలోకములతో (అనగా, ఒక వైపు దేవునితోను మరొక వైపు తోటి మానవులతోను) సమాధానపడు నిమిత్తము దేవుని నిత్య సంకల్పములో భాగమయ్యారను వాస్తవములో నిలిచియుండింది (1:8–10 చూడుము). యూదులు మరియు అన్యజనులు "ఒక్క నూతన పురుషుని" లోనికి "ఏక శరీరముగా" సృష్టింపబడినప్పుడు (2:15, 16), పరలోక భూలోకములను ఐక్యము చేయుటలో గల ఉద్దేశము సూక్ష్మరూపములో అగుపించింది. దేవునితో సమాధానపరచబడుట (2:16), మరియు శరీరము (సంఘము) లోని రక్షణ (5:23) ద్వారా ఈ ఐక్యత కలుగజేసిన నిరీక్షణ, సంఘము యొక్క అనుదిన జీవితములో సజీవంగా ప్రదర్శింపబడవలసి యున్నది.

**నిరీక్షణ,** *elpis* అను గ్రీకు పదము నుండి అనువదింపబడింది, "దానిని సంపాదించుకొనవలెనని ఎదురుచూచు ఎంతో కొంత మంచిని గూర్చిన ఆశ" అను అర్థమునిచ్చుచున్నది.[1] మనము సువార్త ద్వారా పిలువబడి యున్నాము; గనుక మనము సరైన విధంగా ప్రతిస్పందించినప్పుడు, మనము "పిలువబడినవారము" అగుదుము. పిలువబడినవారముగా, మనకు దేవుని వలన నిరీక్షణ కలుగుచున్నది. మన నిరీక్షణ ఆయన వాగ్దానములపై ఆధారపడి యున్నది. మనకు రక్షణ నిరీక్షణ కలదు; మనము మృతుల పునరుత్థానములో నిరీక్షణ కలిగియున్నాము; మనము క్రీస్తునందు నిరీక్షణ కలిగి యున్నాము; మనకు నిత్యజీవ నిరీక్షణ కలదు; క్రీస్తు రెండవ రాకడ గూర్చి మనము నిరీక్షిస్తున్నాము; క్రీస్తు వచ్చినప్పుడు మనము ఆయన వలె ఉండవలెనని నిరీక్షిస్తున్నాము; మనకు పరలోక నిరీక్షణ కలదు.[2] ఇవన్నియును ఒకే ఒక్క నిరీక్షణయైయున్న "[మన] పిలుపు యొక్క నిరీక్షణ లోని" భాగమై ఉన్నాయి.

## ప్రభువు ఒక్కడే (4:5)

**[5]ప్రభువు ఒక్కడే ...**

**వచనము 5. ప్రభువు ఒక్కడే** అను మాటలు యేసు క్రీస్తును సూచిస్తున్నాయి. "ప్రభువు" అనునది పౌలునకు క్రీస్తు విషయంలో ఒక ఇష్టపూర్వకమైన బిరుదై యుండింది.[3] క్రొత్త నిబంధనలో, ఈ పదము యేసు క్రీస్తు మరణము, పునరుత్థానము, మరియు ఆయన హెచ్చింపబడుటకు సంబంధించినంత వరకు ముఖ్యంగా యేసునకు వర్తిస్తుంది. "యేసే ప్రభువు" అనునది ఆది సంఘము యొక్క గొప్ప ఒప్పుకోలై యుండింది.[4]

"ప్రభువు" అను బిరుదులో నాలుగింతల అర్థమున్నది. మొట్ట మొదటిది, *అధికారమును,* భూసంపద సొంతదారుడు కలిగియుండు అధికారము, యజమానికి తన బానిసపై గల అధికారము, లేదా ఒక రాజు తన రాజ్యముపై కలిగియుండు అధికారమును సూచించింది.[5] "ఒకే ప్రభువు"గా, యేసు సమస్త అధికారమును కలిగియున్నాడు (మత్తయి 28:18). మనము నమ్ముచున్న, ఉపదేశిస్తున్న, మరియు అభ్యసిస్తున్న వాటన్నిటికి గల అధికారము

కొరకు క్రీస్తును మరియు ఆయన వాక్యమును విన్నవించుకొంటాము. ఆయన అధికారము మానవుని ఆలోచనలు, అనుభూతులు, లేక ఆశలను అధిగమిస్తుంది. యేసు "సమస్తముపైని ఆయన సంఘమునకు శిరస్సై యున్నాడని" పౌలు చెప్పినప్పుడు (ఎఫెసీయులకు 1:22), పౌలు యేసు క్రీస్తు యొక్క అధికారమును సూచించుచుండెను.

రెండవదిగా, "ప్రభువు" అను పదము యజమానత్వమును సూచిస్తుంది. యేసు మన సొంతదారై యున్నాడు, ఏలయనగా మనలను విమోచించినది (1:7) మరియు సంఘమును తన స్వరక్తమిచ్చి కొనుగోలు చేసినది (అపొస్తలుల కార్యములు 20:28) ఆయనే. మనము విలువపెట్టి కొనబడినవారము గనుక, మనము మన సొంతవారము కాము (1 కొరింథీయులకు 6:19, 20 చూడుము). మూడవదిగా, ఆయన మన ప్రభువై యున్నందునుబట్టి, క్రీస్తు మన యజమానియై యున్నాడు, మరియు మనము ఆయన దాసులమై యున్నాము. తనను గూర్చి తాను చెప్పుకొనుచుండిన సందర్భాల్లో పౌలు, "దాసుడు" అను పదమును తరచుగా ప్రయోగిస్తూ, క్రీస్తు యొక్క ప్రభూత్వమును ఆయన గుర్తించాడని సూచించాడు. నాలుగువదిగా, క్రీస్తు ప్రభువుగా ఆయన తన రాజ్యమును పరిపాలించు రాజై యున్నాడు. మనము యేసు క్రీస్తు అధికారము క్రింద జీవిస్తున్నాము గనుక, మన సొంతదారు ఆయనే, గనుక మనము ఆయన దాసులమై యున్నాము, మరియు ఆయనను రాజుగా గుర్తిస్తున్నాము, ఆయనను వెంబడిస్తున్నాము, మరియు సమస్త విషయములలో మనము ఆయనకు లోబడుచున్నాము. ఆయనే "ఒకే ఒక్క ప్రభువు."

### ఒక్క విశ్వాసము (4:5)

**5విశ్వాస మొక్కటే ...**

**వచనము 5. విశ్వాస మొక్కటే** అను మాటలు సర్వలోకములోని సకల క్రైస్తవులు ఆలింగనము చేసుకొన్న సమస్త సత్యమును గూర్చినది మరియు క్రైస్తవ్యమునే సూచిస్తున్న ఒక ప్రస్తావనయై యున్నవి. అది "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన విశ్వాసమై" యున్నది (యూదా 3), అది అనేకులు లోబడుచున్న విశ్వాసమై యున్నది (అపొస్తలుల కార్యములు 6:7). పౌలు ప్రబోధించిన ఈ విశ్వాసము ప్రజలను పెంపారజేయు విశ్వాసమై యున్నది (గలతీయులకు 1:23; 1 తిమోతి 4:6). కొందరు పతనమయ్యే విశ్వాసము ఇదే, మనము ఒప్పుకొనకుండా ఉండగల విశ్వాసము ఇదే, మరియు మనము పెడదారి పట్టి దాని నుండి దూరముగా తొలగిపోగల విశ్వాసము ఇదే (1 తిమోతి 4:1; 5:8; 6:10, 21). "విశ్వాసము ఒక్కటే" ఏలయనగా క్రైస్తవ్యము, అనగా సంఘము కొరకైన సత్యమును గూర్చినది ఒక్కటే ఉన్నది, మరియు ప్రజలు నేడు దేవుని నుండి పొందుచున్న బయల్పాటు సహితము ఒక్కటే.

### ఒకే బాప్తిస్మము (4:5)

**5బాప్తిస్మ మొక్కటే.**

**వచనము 5. బాప్తిస్మము ఒక్కటే** – ఈనాడు సక్రమమైనదై యున్నది – ఇది రోమీయులకు 6:4 మరియు కొలొస్సయులకు 2:12 ప్రకారము, నీట ముంచుట/పాతిపెట్టబడుట యను

పద్ధతిని పాటించు విధానమై యున్నది. “బాప్తిస్మము,” *baptisma* యొక్క లిప్యంతరీకరణమై యుండి, నీటిలో ముంచడమునకు సంబంధించినదై యున్నది.[6] ఒకడు మత్తయి 28:19, 20లో ఆజ్ఞాపింపబడిన బాప్తిస్మము పొందునప్పుడు నీటిలో మునుగుచు బయటికి వచ్చు విధానము పాటింపబడుతుంది (యోహాను 3:23; అపొస్తలుల కార్యములు 8:36, 38, 39 చూడుము). క్రొత్త నిబంధన ప్రకారమైన బాప్తిస్మము పొందగోరువారు మారుమనస్సు నొందుటకు ఇష్టపడుచుండు విశ్వాసులై యున్నారు (మార్కు 16:15, 16; అపొస్తలుల కార్యములు 2:38) గనుక వారు దేవుని కుమారుడైన యేసు క్రీస్తునందు వారికున్న విశ్వాసమును ఒప్పుకొంటారు (మత్తయి 10:32, 33; అపొస్తలుల కార్యములు 8:37; రోమీయులకు 10:9, 10 చూడుము). రక్షింపబడుట (మార్కు 16:16; 1 పేతురు 3:21), పాప క్షమాపణ నొందుట (అపొస్తలుల కార్యములు 2:38), ఆయన సంఘములోనికి చేర్చబడుట (1 కొరింథీయులకు 12:13), మరియు క్రీస్తు నందు నిలిచియుండుట (రోమీయులకు 6:3; గలతీయులకు 3:27). బాప్తిస్మము యొక్క నాలుగింతల ఉద్దేశమై యున్నది.

అపొస్తలుల కార్యములు 2:38లో చెప్పబడుచున్నట్లుగా “మీ పాప క్షమపణ నిమిత్తము” అనగా, “మీ పాపములు క్షమింపబడునట్లు”కు బదులుగా “మీ పాపముల మూలమున” అని అర్థమిచ్చుచున్నదని కొందరు చెప్పుదురు. ఏది ఏమైనా, “మీ పాప క్షమాపణ నిమిత్తము” అను మాటలు ఆయన రక్తము “పాప క్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు” చిందింపబడుచున్నదని యేసు చెప్పిన సందర్భము ననుసరిస్తూ మత్తయి 26:26–28లో వ్రాయబడియున్నట్లు (ఆగ్లములోను, గ్రీకులోను) ఒకే విధముగా నున్నవని చెప్పుకొనాల్సిన అవసరమున్నది. ఆయన రక్తము “పాపములు అదివరకే క్షమింపబడి నందువలన” చిందింపబడుచుండినదని యేసు చెప్పుచుండెనా లేక, “పాపములు క్షమింపబడునట్లు” చిదింపబడుచుండినదని చెప్పుచుండెనా? పాపములు అదివరకే క్షమింపబడి యున్నట్లయితే, యేసు మరణించాల్సిన అవసరమేమున్నది? “పాపములు క్షమంపబడునట్లు” ఆయన తన ప్రాణము నర్పించాడు, మరియు అపొస్తలుల కార్యములు 2:38లో మనకు తెలియజెప్పబడుచున్న బాప్తిస్మము యొక్క ఉద్దేశము అదే అని పేతురు విశదము గావిస్తున్నాడు. బాప్తిస్మము, దాని నుండి వేరుచేయబడజాల నంతగా పాప క్షమాపణతో ముడిపడి యున్నది. బాప్తిస్మమే, తనంతట అదే దేనినైనను సంపాదించదు లేక యోగ్యము చేయదు; కానీ విధేయతతో లోబడుట ద్వారా, ఒకడు దేవుని కృపా వరమును – అనగా, పాప క్షమాపణను అంగీకరిస్తాడు. ఎఫెసీయులకు 4వ అధ్యాయంలోని “బాప్తిస్మము ఒక్కటే” ఇదే అయియున్నది.

### ఒకే దేవుడు (4:6)

**6అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికిపైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు.**

**వచనము 6. దేవుడు ఒక్కడే,** మరియు క్రీస్తు ద్వారా ఆయన క్రైస్తవులకు **తండ్రి** అయ్యాడు ఏలయనగా క్రీస్తు నందున్న **వారందరు** ఆయన పిల్లలై యున్నారు (రోమీయులకు

8:16, 17; గలతీయులకు 3:26, 27). దేవుని సార్వభౌమత్వమును వర్ణిస్తూ, ఒకే ఒక్క ఈ దేవుడు **అందరికి పైగా** తండ్రియై యున్నాడని పౌలు రూఢిపర్చుచున్నాడు. ఆయన **అందరి ద్వారా** కూడ ఉన్నాడు, అనగా ప్రజల జీవితాల్లో దైవాధీనమైన ఆయనజోక్యమును ఇది సూచిస్తుంది. చివరగా, దేవుడు **అందరిలోను** ఉన్నాడని చెప్పబడుచున్నది, అనగా ఆయన తన ప్రజలతో కూడా ఉన్నాడని ఇది సూచిస్తుంది.

పౌలు "ఐక్యమునకు సంబంధించిన ఏడు స్తంభాలను" - బయలుపరచబడిన దేవుని చిత్తము యెడల సరైన వైఖరి కలిగియుండుటకు వెదకుచుండు మనమందరమును అంగీకరించాల్సిన ఏడు సత్యములు - మనముందుంచుచున్నాడు. మౌలికమైన ఈ సత్యములను అంగీకరించుట ద్వారా మాత్రమే మనము "సమాధానమను బంధము చేత **ఆత్మ** కలిగించు ఐక్యమును కాపాడుకొనగలము" (4:1).

## అన్వయము

### క్రైస్తవ ఐకమత్యమునకు దేవుని ప్రణాళిక (4:4-6)

దేవుని బృహత్ ప్రణాళిక ఐకమత్యమును గూర్చినదై యున్నది. మన ఐక్యత కొరకైన నేపథ్యమును రూపించు ఏడు "ఒక్కటే" అను విషయాలను పౌలు పేర్కొన్నాడు. మనమందరమును ఒక్క శరీరములోని సాటియైన అవయవములమై యున్నాము. ఈ ఒక్క శరీరములోని ప్రతి సభ్యునికి ఆ ఒక్క ఆత్మయే అనుగ్రహింపబడెను; ఆయన మన ఒక్కొక్కరిలో నివసించుచున్నాడు. ప్రతి హృదయమును ఒక్క నిరీక్షణయే నింపుచున్నది, అదే మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క ధన్యకరమైన రెండవ రాకడయై యున్నది. మనలందరిని పరిపాలించుచున్నవాడు ఒక్క రాజే. ఒక్క విశ్వాసమే, అనగా, ఒకే విధమైన ఉపదేశములు, మన జీవితములను నియంత్రించుచుండును, గనుక మనము మౌలికమైన సమష్టి విశ్వాసములను అంటిపెట్టుకొని యుందుము. క్రైస్తవులందరు ఒకే శరీరము (సంఘము) లోనికి ఒకే మార్గము గుండా ప్రవేశించారు: అదే ఒక్క బాప్తిస్మము. అందరికిని తండ్రియైన దేవుడు ఒక్కడే, ఆయన మనలను ప్రేమిస్తున్నాడు, గనుక గతించిన నిత్యత్వము మొదలుకొని భవిష్యత్ నిత్యత్వము వరకు సమస్తము గూర్చి చురుకైన ఎన్నో వ్యూహములను రచించాడు. ఆ సమస్తములో మనము ఒకటై యుండాలని ఆయన ఆశిస్తున్నాడు!

యేసు చేసిన చివరి ప్రార్థన ఆయనను వెంబడించుచున్నవారి ఐక్యత గూర్చినదై యున్నది: "పరిశుద్ధుడవైన తండ్రీ, మనము ఏకమై యున్నలాగున వారును ఏకమై యుండునట్లు, నీవు నాకు అనుగ్రహించిన నీ నామమందు వారిని కాపాడుము"; "... వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా ఉన్నందున నీవు నన్ను పంపితివనియు, నీవు నన్ను ప్రేమించినట్టే వారిని కూడ ప్రేమించితివనియు, లోకము తెలిసికొనునట్లు ..." (యోహాను 17:11, 23).

క్రిస్ బుల్లర్డ్

సూచనలు

[1]Spiros Zodhiates, ed., *The Complete Word Study New Testament*, 2d ed. (Chattanooga, Tenn.: AMG Publishers, 1991), 911. [2]అపొస్తలుల కార్యములు 23:6; 24:14–15; 26:6, 7; రోమీయులకు 1:1–7; 8:24; 1 కొరింథీయులకు 15:19; కొలొస్సయులకు 1:5, 27; 2 థెస్సలొనీకయులకు 2:14; 1 తిమోతి 1:1; తీతు 2:13; 1 యోహాను 3:2, 3 చూడుము. [3]రోమీయులకు 10:9; 14:8, 9; 1 కొరింథీయులకు 8:6; 12:3; ఫిలిప్పీయులకు 2:9–11 చూడుము. [4]Willam Barclay, *Jesus As They Saw Him* (London: SCM Press, 1962), 408–20. [5]Ibid. [6]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 165.